# పార్లమెంట్ సమావేశాల రోజులు తగ్గినయ్

- 17వ లోక్‌సభలో ఏడాదికి సగటున 55 రోజులే
- మొదటి లోక్‌సభలో ఇది 135 రోజులు
- పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ అధ్యయనం

**న్యూఢిల్లీ :** భారత్‌లో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 17వ లోక్‌సభ రద్దు కావటానికి సమయం దగ్గరపడుతున్నది. 17వ లోక్‌సభ సమావేశాలు శుక్రవారం నాటికి ముగిశాయి. అయితే, మోడీ ప్రధానిగా ఉన్న కాలం నాటి ఈ పార్లమెంటు సమావేశాలు వివిధ అంశాలపై చర్చించటానికి ఏడాదికి సగటున 55 రోజుల మాత్రమే వెచ్చించటం గమనార్హం. ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సభా నాయకుడిగా ఉన్న మొదటి లోక్‌సభ సగటు వార్షిక సమావేశాలు 135 రోజులు జరగటం గమనార్హం. పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ ద్వారా జూన్, 2019 నుంచి ఫిబ్రవరి, 2024 మధ్య పార్లమెంటు గణాంక అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది.

అతి తక్కువ సమావేశాలకు సంబంధించిన వివరణలలో ఒకటి కోవిడ్-19 మహమ్మారి. ఒక్కో సెషన్ ముందుగానే రద్దు కావటానికి వేర్వేరు కారణాలున్నాయి. ఐదేండ్లలో, పార్లమెంటు 2020లో అత్యల్ప రోజులు (మొత్తం 33) సమావేశమైంది. 17వ లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ లేకుండా తొలిసారిగా పని చేసింది. ఇది రాజ్యాంగబద్ధంగా ఉండాల్సిన స్థానం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 93 ప్రకారం వీలైనంత త్వరగా లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లను ఎన్నుకోవాలి. కానీ, అలా జరగకపోవటం గమనార్హం.

మోడీ ప్రభుత్వం ఎలాంటి చర్చా లేకుండానే చాలాసార్లు హడావుడిగా బిల్లులు ఆమోదింపజేసుకుంటున్నదని ప్రతిపక్షాలు తరచూ విమర్శిస్తున్నాయి. గణాంకాలు సైతం ప్రతిపక్షాల వాదనకు మద్దతుగా కనిపిస్తున్నాయి. 58 శాతం బిల్లులు ప్రవేశపెట్టిన రెండు వారాల్లోనే ఆమోదించబడ్డాయి. జమ్మూకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లు, 2019, మహిళా రిజర్వేషన్ బిల్లు, 2023 ప్రవేశపెట్టిన రెండు రోజుల్లోనే ఆమోదించబడ్డాయి. లోక్‌సభలో గంట కంటే తక్కువ చర్చతో 35 శాతం బిల్లులు ఆమోదం పొందాయి.

రాజ్యసభలో ఇది 34 శాతంగా ఉన్నది. 16 శాతం బిల్లులు మాత్రమే పరిశీలన కోసం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలకు పంపబడ్డాయి. ఇది మునుపటి మూడు లోక్‌సభలకు సంబంధించిన గణాంకాల కంటే తక్కువ కావటం గమనార్హం.

17వ లోక్‌సభలో 729 ప్రయివేటు బిల్లులు (పీఎంబీ) ప్రవేశపెట్టబడ్డాయి. ఇది 16వ లోక్‌సభ మినహా మునుపటి అన్ని లోక్‌సభల కంటే ఎక్కువ. అయితే వాటిలో రెండు మాత్రమే చర్చకు వచ్చాయి. రాజ్యసభలో 705 పీఎంబీలు ప్రవేశపెట్టబడ్డాయి. ఇందులో 14 చర్చకు వచ్చాయి

# సామరస్యంతోనే పరిష్కారం..ఘర్షణతో నష్టం

- కృష్ణా జలాల హక్కులపై సీపీఐ సభ్యులు కూనంనేని

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

నీటికి సంబంధించిన సమస్యలను సామరస్య పద్ధతుల్లో, సహృద్భావ వాతావరణంలో చర్చల ద్వారా పరిష్కరించుకోవడమే కీలకమనీ, ఒక రాష్ట్రం మరో రాష్ట్రంతో ఘర్షణకు దిగితే మరింత నష్టం జరిగే ప్రమాదం ఉందని సీపీఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింతపై సోమవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంతో సఖ్యత కూడా అవసరమేనన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు సభ్యులుగా కేంద్ర జలవనరుల మంత్రి చైర్మన్ ఉన్న అపెక్స్ కౌన్సిల్ ఉభయ రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కారం చేయాలనే ఆలోచన ఉంటే ఈ పాటికి సమస్య పరిష్కారం అయ్యేదని, ఒకవేళ వాళ్ళ నుండి చొరవ ఉండి, మన దగ్గర లేక మనమే చెడగొట్టుకుంటే ఏమీ చేయలేమన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ తర్వాత దాన్ని మర్చిపోయిందని విమర్శించారు. గతంలో వై.ఎస్.రాజశేఖర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డి పాడు సామర్థ్యాన్ని 11వేల క్యూసెక్కు 44వేలకు పెంచిన సందర్భంలోనే నీటి తరలింపునకు బీజం పడిందన్నారు.

ఆ సమయంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసే ఉన్నాయని గుర్తుచేశారు. పోతిరెడ్డిపాడు సామర్థం పెంచినప్పుడు కూడా వారంతా కలిసే ఉన్నారనీ, తొలుత ఆటంకం చెప్పినా ఆ తర్వాత అంగీకరించారని చెప్పారు. రాయలసీమకు పోతిరెడ్డిపాడు నీళ్ల తరలింపునకు సంబంధించి గొడవ మొదలైందని గుర్తుచేశారు. ఇంత కాలం మౌనంగా ఉండి, తామే అభ్యంతరం వ్యక్తం చేశామన్నీఎ, లేఖలు రాశామని చెబుతున్నారని, అవన్నీ కూడా అంతర్గత అవగాహన మాత్రమేనని చెప్పారు.

ఆనాడు 44వేల క్యూసెక్కుల కోసం ఎంతో హడావుడి చేశామని, తరువాత ఏకంగా 94వేల క్యూసెక్కుల నీటిని తీసుకెళ్ళినప్పుడు ఏమైనా ఆందోళన జరిగిందా అని నిలదీశారు. ఇద్దరు సీఎంల మధ్య సాన్నిహిత్య సంబంధం ఉందనీ, ఈ విషయంలో ఎప్పుడైనా కచ్చితంగా ప్రశ్నించారా? అని అడిగారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా రోజుకు మూడు టీఎంసీలను తీసుకెళ్ళుంటే ఏమి చేశారని అడిగారు.

ఏపీతో ఐక్యంగా కొట్లాడాల్సిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఇక్కడ సభలో కొట్లాడుకుం టున్నాయన్నారు. కేఆర్ఎంబీ కోసం గత ప్రభుత్వం రూ.200 కోట్లు కేటాయించిందనీ, అంటే బోర్డును అంగీకరించడమేనని చెప్పారు. పదేండ్ల నుంచి నీళ్ళు తరలించుకుపోతుంటే ఎందుకు ప్రజాందోళన చేయలేదని ప్రశ్నించారు. కృష్ణానదిలో 50 :50 నిష్పత్తిలో నీటి వాటాను ఎందుకు వదులుకున్నారని నిలదీశారు. ప్రస్తుతం పోతిరెడ్డి పాడు, ముచ్చుమర్రి, రాయలసీమ ఎత్తిపోతల ద్వారా కృష్ణా నీటి తరలింపు కొనసాగితే రోజుకు 9.5 టిఎంసిల నీరు గ్రావిటీ ద్వారా తరలిపోతాయనీ, 17-18 రోజుల్లోనే శ్రీశైలం ఖాళీ అయ్యి మనకేమి మిగల బోవని హెచ్చరించారు. దీనివల్ల మహబూబ్‌నగర్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణా గోదావరి జలాల్లో తెలంగాణకు జరుగుతున్న నష్టంపై శాసనసభలో ప్రత్యేక చర్చ జరగాలన్నారు.

# ఆమోదం లభించడం చారిత్రాత్మకం

## పొగాకు వాణిజ్య ప్రకటనల నిషేధంపై మాచన రఘునందన్ హర్షం

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

సిగరెట్, పొగాకు సంబంధిత ఉత్పత్తులు, వినియోగానికి సంబంధించి వాణిజ్య ప్రకటనలను రాష్ట్రంలో నిషేధిస్తూ చట్టం చేయడం పట్ల పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత మాచన రఘునందన్ హర్షం వ్యక్తం చేశారు.

ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీలో ఈ బిల్లుకు ఆమోదం లభించడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నదని ధన్యవాదాలు తెలిపారు. హుక్కాపై కూడా నిషేదం విధిస్తూ బిల్లును ఆమోదించడం. శుభపరిణామని అభివర్ణించారు. ఈ చర్య దేశంలోని ఇతర రాష్ట్రాలు ప్రజల ఆరోగ్య గురించి ఆలోచింపజేసేదిగా ఉందని తెలిపారు.

# కృష్ణా జలాల కోసం కాదు...

- బీఆర్ఎస్ పరిరక్షణ కోసమే : టీడీపీ విమర్శ

**నవతెలంగాణ -హైదరాబాద్**

. సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి తెలంగాణలో బీఆర్ఎస్, ఆంధ్రలో జగన్ రాజకీయలబ్ధి పొందేందుకు కేసీఆర్ కృష్ణా జలాలపై డ్రామా నడిపిస్తున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ విమర్శించారు. మంగళవారం నల్లగొండలో కేసీఆర్ నిర్వహించే సభ కృష్ణా జలాల పరిరక్షణ కోసం కాదనీ, తన పార్టీ బీఆర్ఎస్ పరిరక్షణ కోసమేనని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఛీత్కారనికి గురైన కేసీఆర్, తన పార్టీ ఎమ్మెల్యేలు, క్యాడర్‌ను కాపాడుకోవడం కోసమే కృష్ణా జలాల పేరుతో సభ నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. అంతే కాకుండా మొన్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ఒకరోజు ముందు నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఏపీ సీఎం జగన్ ఏపీ పోలీసుల చేత ఆక్రమించుకొని సెంటిమెంట్‌ని రెచ్చగొట్టి బీఆర్ఎస్‌కు లబ్దిచేయాలని చూశారన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కష్ణా జలాల పరిరక్షణను విస్మరించి, ఇప్పుడు రాజకీయాలు చేయడం సరైంది కాదన్నారు. ప్రాజెక్టులకు పూర్తి చేయకుండా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఈమేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.


**STARLITE GLOBAL ENTERPRISES (INDIA) LIMITED**
CIN NO L17110TG1962PLC000915
Regd. Office: Plot No# 14 Office No #603, Shangrilla Plaza, Road No 2, Banjarahills, Hyderabad-500034, Telangana State. Off No: 040-40909988 FAX No:+91-40-40909900
Email id: info@starliteglobal.in Website: www.starlitegroup.co.in

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి ఆడిట్‌చేసిన/ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ॥లక్షలలో)

| వివరాలు | ముగిసిన 3 నెలలు | ముగిసిన 6 నెలలు | ముగిసిన 9 నెలలు | ముగిసిన 3 నెలలు | ముగిసిన 12 నెలలు |
|---|---|---|---|---|---|
| | 31.12.2023 | 30.09.2023 | 31.12.2023 | 31.12.2022 | 31.03.2023 |
| | ఆడిట్‌చేయనివి | ఆడిట్ చేసినవి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేసినవి |
| 1. ఆపరేషన్‌ల నుండి పూర్తి ఆదాయం | 340.9 | 300.93 | 974.49 | 299.05 | 1449.43 |
| 2. పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) | 88.3 | 12.86 | 150.51 | 4.41 | 169.9 |
| 3. పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) | 59.14 | 18.27 | 100.01 | (26.91) | 82.51 |
| 4. కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం | 0 | | 0 | 0 | 0 |
| 5. చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10 చొప్పున) | 397.28 | 397.28 | 397.28 | 397.28 | 397.28 |
| 6. ఇతర ఈక్విటీ (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి) | 2536.12 | 2476.99 | 2536.12 | 2399.95 | 2436.11 |
| 7. వాటా ఒక్కింటికి రాబడి (వార్షికం కానిది) | 1.49 | 0.46 | 2.52 | (0.68) | 2.08 |
| ఎ) బేసిక్ | 1.49 | 0.46 | 2.52 | (0.68) | 2.08 |
| బి) డైల్యూటెడ్ | 1.49 | 0.46 | 2.52 | (0.68) | 2.08 |

1. కంపెనీ యొక్క కీ స్టాండ్‌అలోన్ ఆర్థిక సమాచారం దిగువ ఇవ్వబడిన విధంగా ఉంది.

| వివరాలు | ముగిసిన 3 నెలలు | ముగిసిన 6 నెలలు | ముగిసిన 9 నెలలు | ముగిసిన 3 నెలలు | ముగిసిన 12 నెలలు |
|---|---|---|---|---|---|
| | 31.12.2023 | 30.09.2023 | 31.12.2023 | 31.12.2022 | 31.03.2023 |
| | ఆడిట్‌చేయనివి | ఆడిట్ చేసినవి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేసినవి |
| ఆపరేషన్‌ల నుండి ఆదాయం | 330.58 | 216.51 | 793.56 | 227.75 | 977.49 |
| పన్నుకు ముందు లాభం/ (నష్టం) | 99.65 | 6.79 | 153.56 | 0.64 | 137.67 |
| పన్ను తరువాత లాభం/ (నష్టం) | 71.38 | 12.46 | 105.28 | (27.39) | 53.52 |
| పూర్తి సమగ్ర ఆదాయం | 0 | | 0 | 0 | 0 |

2. సెబీ (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన 31, డిసెంబర్,2023తో ముగిసిన త్రైమాసికం యొక్క ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ అండ్ స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. 31, డిసెంబర్,2023తో ముగిసిన త్రైమాసికం యొక్క ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ అండ్ స్టాండ్‌అలోన్ ఫలితాల స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్: (www.msei.in) సై ఇన్వెస్టర్లకు మరియు కంపెనీ వెబ్‌సైట్: (http://www.starliteglobal.in/investors/) పై అందుబాటులో ఉంటాయి.
3. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 12,ఫిబ్రవరి,2024 తేదీన నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశాల్లో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. 31, డిసెంబర్,2023తో ముగిసిన త్రైమాసికానికి జారీచేసిన లిమిటెడ్ రివ్యూలో క్వాలిఫికేషన్స్ లేవు.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
Starlite Global Enterprises (India) Ltd
సంజయ్ పట్వారి
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00253330

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12,ఫిబ్రవరి,2024



ఇండియన్ బ్యాంక్ Indian Bank ఇలాహాబాద్ ALLAHABAD

**సింధి కాలనీ సికింద్రాబాద్ బ్రాంచ్**
చిరునామా: 1-8-51/జి, ఫ్లాట్ నెం.12, స్ట్రీట్ నెం.12, కృష్ణా నగర్ కాలనీ, పి.జి. రోడ్డు, సికింద్రాబాద్.

**అనుబంధం-4 (రూల్- 8(1) ప్రకారం)**
**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువ పేర్కొన్న ఇండియన్ బ్యాంక్ యొక్క దిగువ సంతకందారైన అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 అండ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తో పాటు చదవదగిన రూల్స్ 8 మరియు 9కు అనుగుణంగా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రహీత/లు: 1) శ్రీమతి ఆవుల విజయ లక్ష్మి, తండ్రి: నారాయణ ఎ 2) శ్రీ పుట్టి తుల్సి రాజ్, తండ్రి: కృష్ణ, హామీదారు వారు మా యొక్క సింధి కాలనీ సికింద్రాబాద్ బ్రాంచ్ వారికి తేది:17-08-2023 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.10,48,070/- (రూపాయలు పది లక్షల నలభై వెయిమిది వేల డెబ్బై మాత్రమే) మొత్తాన్ని నోటీసు ముద్రిన తేదీ నుంచి 60రోజుల్లోపు భవిష్య వడ్డీతో కలుపుకొని తిరిగి చెల్లించాలని కోరుతూ 17-08-2023 తేదీన డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.
రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతకు మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న అధీకృత అధికారి అతడు/ఆమెకు దిగువ పేర్కొన్న ఆస్తిని పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని మరియు దీనితో పాటు చదవదగిన రూల్ 8 మరియు 9 ప్రకారం 09-02-2024 (స్వాధీనతా తేది ఇక్కడ భవిష్యతంగా పేర్కొనాలి) తేదీన దిగువ పేర్కొన్న ఆస్తిని తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. ఇందుమూలంగా రుణగ్రహీతకు తెలియజేయునది ఏమనగా సర్ఫేసీ యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం రుణగ్రహీతలు బ్యాంక్ వారి ద్వారా స్వాధీనం చేసుకోబడిన ఆస్తులను తిరిగి పొందేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.
ఇందుమూలంగా రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలను నిర్వహించొద్దు. ఎలాంటి లావాదేవీలు నిర్వహించినా ఇండియన్ బ్యాంక్ యొక్క ఛార్జ్‌కు లోబడి ఉంటుందని హెచ్చరించడమైనది. రుణగ్రహీత నుంచి తేది:09-02-2024(లేబెస్ట్ బకాయి తేదీని ఇవ్వాలి) నాటికి బకాయి ఉన్న రూ.10,64,037.00/- (రూపాయలు పది లక్షల అరవై నాలుగు వేల ముప్పై ఏడు మాత్రమే) మొత్తాన్ని భవిష్య వడ్డీ, కాస్ట్ మరియు ఛార్జీలను కలుపుకొని తిరిగి చెల్లించవలసిన లోబడి ఉంటుందని తెలియజేయనైనది.

**స్థిరాస్తికి సంబంధించిన వివరాలు**
ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ యూనిట్ నెం.జి-07 (అస్సెస్‌మెంట్ ఎడి ఎఫ్‌నెం.జి7/జిఎఫ్), గ్రౌండ్ ఫ్లోర్, "శ్రీ సాయి రెసిడెన్సి"భవనం, నిర్మిత విస్తీర్ణం 775చ.అ. (కామన్ ఏరియాస్ మరియు స్కూటర్ పార్కింగ్‌తో పాటుగా కలుపుకొని) రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణం 40.00చ.గ. (మొత్తం విస్తీర్ణం 1165చ.గ.) ప్రెమిసెస్ నెం.3-7-38, కాకాగూడ గ్రామం, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం మరియు సదరు ఆస్తి శ్రీమతి ఆవుల విజయ లక్ష్మి, తండ్రి: నారాయణ ఎ పేరిట ఉన్నది, మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: కారిడార్& యూనిట్ నెం.జి-8, తూర్పు: ఇంటి నెం.3-7-38/3, పడమర: యూనిట్ నెం.జి-06, మొత్తం కాంప్లెక్స్ యొక్క హద్దులు: ఉత్తరం: ఇంటి నెం.3-7-38 భాగం, దక్షిణం: మసీదు, తూర్పు: ఇంటి నెం.3-7-38/3, పడమర: రోడ్డు.

తేది:09-02-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం:హైదరాబాద్ ఇండియన్ బ్యాంక్



**Lokesh Machines Limited** is one of the trusted, innovation-led brands, offering state of the art machine tools and manufacturing solutions in domestic and global markets.

REGISTERED OFFICE:
B-29, EEIE, Stage II, Balanagar, Hyderabad- 500037, Telangana
CIN: L29219TG1983PLC004319

Contact No. +91-4023079310,11,12,13
Email: cosecy@lokeshmachines.com;
Website: www.lokeshmachines.com

31, డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

23% REVENUE YoY | 28% EBITDA YoY | 40% PBT YoY | 36% PAT YoY

(రూ.లక్షల్లో)

| వివరాలు | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన తొమ్మిది నెలలు | | ముగిసిన సం॥నికి |
|---|---|---|---|---|---|---|
| | 31.12.23 | 30.09.23 | 31.12.22 | 31.12.23 | 31.12.22 | 31.03.23 |
| | (ఆడిట్‌చేయనివి) | (ఆడిట్‌చేయనివి) | (ఆడిట్‌చేయనివి) | (ఆడిట్‌చేయనివి) | (ఆడిట్‌చేయనివి) | (ఆడిట్‌చేసినవి) |
| ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం | **8649.05** | 7641.52 | 6292.40 | 21320.49 | 17330.11 | 24030.24 |
| కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటెలంకు ముందు) | **767.79** | 469.55 | 355.22 | 1346.19 | 799.78 | 1291.51 |
| పన్నుకు ముందు కాలవ్యవధిలో నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెలం తరువాత) | **767.79** | 469.55 | 514.36 | 1346.19 | 958.92 | 1450.65 |
| పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెలం తరువాత) | **510.53** | 328.68 | 360.05 | 915.41 | 671.24 | 967.35 |
| కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో సమీకృత లాభం/నష్టం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | **510.53** | 328.68 | 360.05 | 915.41 | 671.24 | 972.89 |
| ఈక్విటీ వాటా మూలధనం | **1,789.68** | 1,789.68 | 1,789.68 | 1,789.68 | 1,789.68 | 1,789.68 |
| గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి) | - | - | - | - | - | 14107.81 |
| వాటా ఒక్కింటికి రాబడులు (రూ.10 చొప్పున) | | | | | | |
| బేసిక్: (రూ.) | **2.85** | 1.84 | 2.01 | 5.11 | 3.75 | 5.41 |
| డైల్యూటెడ్: (రూ.) | **2.85** | 1.84 | 2.01 | 5.11 | 3.75 | 5.41 |

**ముఖ్యాంశాలు:**
1) 31, డిసెంబర్,2023తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు పై విధంగా ఉన్నవి మరియు సదరు ఆర్థిక ఫలితాలు సెబి (లిస్టింగ్‌ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33ను అనుసరించి స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలు చేయబడినవి. ఆడిట్ చేయని 31,డిసెంబర్,2023తో ముగిసిన త్రైమాసిక ఫలితాలు స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com & www.nseindia.comవద్ద మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.lokeshmachines.com వద్ద అందుబాటులో ఉంటాయి.
2) పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 12, ఫిబ్రవరి,2024 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. 31,డిసెంబర్,2023తో ముగిసిన త్రైమాసికం కొరకు చట్టబద్ధమైన ఆడిటర్లు వారి పరిమిత సమీక్షను నిర్వహించారు మరియు వీటిలో ఎలాంటి మార్పులు లేకుండా జారీ చేయడమైనది.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
సం/-
ముల్లపూడి లోకేశ్వర రావు,
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00989447

ప్రదేశం:హైదరాబాద్
తేది:12 ఫిబ్రవరి,2024



SOUTH INDIAN Bank
Ground Floor, Hari Hara Estates, Opp. ISI Busstop, Street No.8, Habsiguda, Hyderabad, Telangana-500007. Tel: 040-27156035

**Gold Auction for Mortgages at Bank**

Whereas, the authorized officer of The South Indian Bank Ltd., issued Sale notice(s) calling upon the borrower to clear the dues in gold loan availed by him. The borrower had failed to repay the amount, notice is hereby given to the borrower and the public in general that the undersigned will conduct online auction of the gold ornaments strictly on **"As is What is Basis"**& **"Whatever there is Basis"**& **"Without Recourse Basis"**. The auction will be conducted online through https://egold.auctiontiger.net on **20.02.2024 at 03:00pm** to 04:00pm for the borrower account number **0549653000077277.** Please contact **9989700902** for more information. Visit **https://egold.auctiontiger.net** for detailed terms & conditions.

Sd/- Manager, The South Indian Bank Ltd.



**NOTICE**
**(Lost Document)**

**"NOTICE"** is hereby given to the public at large that my client Sri. Yerubandi Jagadeesh Prabhakar son of Sri. Sreerama Murthy Yerubandi, has lost/misplaced the original **Sale Deed bearing Document No.816 of 1997 dated 22.4.1997 registered at the office of S.R.O Banjara Hills, on 8.12.2023** in relating to the below stated property:

**Premises bearing MCH No.8-1-405/A/54, Plot No.54 in Sy.No.318 and 319** admeasuring 300 Sq.yrds, situated at Arunodaya Co-Operative Housing Society Ltd., Shaikpet, Hyderabad and bounded by: North : 30 Ft Wide Road; South: Plot No.55; East : Plot No.53; West : 30 Ft Wide Road;

If any person has found the same, request to contact the undersigned and such person shall be suitably rewarded. A complaint in this regard was lodged with P.S.Banjara Hills.

**S.MADHUSUDHAN RAO**
ADVOCATE
Flat No. 102, Siddhartha Residency, Plot No.56, Kavuri Hills, Madhapur, Hyderabad-500033
Mobile : 9989354447

**Hyderabad**
**Dated: 9.2.2024**



**ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్**
CIN: U67100TZ2014PTC020363
కార్పొరేట్ ఆఫీసు: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కెల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్కరి చౌక్, దాదర్ (డబ్ల్యు), ముంబయి-400028.
Email: rajesh.jumani@omkaraarc.com Authorised Officer M no.: +91 98840 62068 / 9344684194

(అనుబంధం-4-ఎ)
(ప్రైవేట్ ప్లేస్‌మెంట్ క్రింద స్థిరాస్తి అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన 9(1)తో చదువబడే రూల్ 8(6)కు నియమాలను చూడండి)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(5)(డి) మరియు 8(6) మరియు 8(8) మరియు 9(1)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("సార్ఫాసీ యాక్ట్") క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులు& తాకట్టుదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/హార్ట్‌గేచేయబడినది, ఏదైతే, దానిని ఒంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఎఆర్‌పిఎల్) యొక్క అధీకృత అధికారిచేత స్వాధీనంచేసుకోబడినది. మరియు ప్రైవేట్ క్రెడిట్ ద్వారా విక్రయించుటకు ప్రతిపాదిస్తుంది. తదుపరి, ఓఎఆర్‌పిఎల్ (ఒంకార కిపిఎస్ 22/2020-21 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తూ) అసైనర్ కంపెనీ నుండి దిగువ చూపిన సెక్యూరిటీతోపాటు ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఎఫ్‌ఇహెచ్‌ఎఫ్‌సిఎల్) అనగా., (అసైనర్ కంపెనీ) నుండి అసైన్‌మెంట్ తేదీ: 26.02.2021 ఆధారంగా దిగువ ఖాతాల పూర్తి బకాయి డెట్స్‌ను సేకరిస్తుంది. అదే విధంగా, బకాయిల రికవరీ మరియు సెక్యూరిటీ స్వాధీనంకు సాధికారత మరియు అసైనర్ కంపెనీ ఓఎఆర్‌పిఎల్ అడుగులు వేస్తుంది. ఓఎఆర్‌పిఎల్ యొక్క అధీకృత అధికారి, అసైనర్ నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు మరియు అదే విధంగా భౌతిక స్వాధీనంచేసుకున్నారు. ఓఎఆర్‌పిఎల్ యొక్క అధీకృత అధికారి, ఆస్తి అమ్మకం కొరకు, ఇటీవలి మూడు వేలంపాట్లో విఫలంచెందు బడుచు దిగువ చూపిన సదరు రుణగ్రహ